



# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

12 మార్చి ,2025 బుధవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


### బియ్యం లేక తెరుచుకోని

# రేషన్ దుకాణాలు

- మార్చి 11అయిపోయిన రేషన్ షాపులకు రాని బియ్యం
- బియ్యం కోసం షాపుల చుట్టూ తిరుగుతున్న లబ్ధిదారులు



**మిర్యాలగూడ నవభూమి,మార్చి 11:-** ప్రతి నెల పేదలకు ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా అందించాల్సిన రేషన్ బియ్యం ఈనెల 11 గడిచిన ఇప్పటి వరకు చౌక ధరల దుకాణాలకు అందలేదు. రేషన్ బియ్యం తినే పేదలు బియ్యం కోసం గత 11 రోజులుగా రేషన్ దుకాణాల చుట్టూ తిరుగుతున్న బియ్యం లేవంటూ సమాధానాలు వస్తున్నాయి. బియ్యం లేక చాలా ప్రాంతాలలో ఇప్పటివరకు రేషన్ దుకాణాలు తెరుచుకోలేదు. ప్రతినెల ఒకటో తేదీ నుండి 15 వరకు రేషన్ దుకాణాలలో బియ్యం సరఫరా చేయాల్సినప్పటికీ ఇప్పుడు 11 తేదీ దాటిన ఇప్పటివరకు దుకాణాలకు బియ్యం రాకపోవడంతో బియ్యం సరఫరా జరగటం లేదు. రేషన్ బియ్యం కోసం పేదలు ప్రతిరోజు దుకాణాల చుట్టూ తిరుగుతున్న బియ్యం అందడం లేదు. ప్రధానంగా జిల్లాలో రేషన్ బియ్యం నిల్వ చేసే గోదాములలో బియ్యం నిల్వలు లేకపోవడంతో రేషన్ దుకాణాలకు సరఫరా కాలేదని అధికారులు చెబుతున్నప్పటికీ బియ్యం కొరతకు అధికారులే కారణమని మరికొందరు ఆరోపిస్తున్నారు. స్థానికంగా గోదాములో ఉన్న బియ్యం ఇటీవల కాలంలో ఖమ్మం జిల్లాకు తరలించగా ఇప్పుడు ఉమ్మడి నల్గొండ జిల్లాలో రేషన్ దుకాణాలకు బియ్యం లేక ఇబ్బందులు పడుతున్నారని పలువురు డీలర్లు ఆరోయిస్తున్నారు. బియ్యం ఎప్పుడు వస్తాయో తెలియక డీలర్లు, బియ్యం ఎప్పుడు ఇస్తారని లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు.నల్గొండ జిల్లాలో 997 రేషన్ దుకాణాలకు 8 బియ్యం గోదాముల నుండి బియ్యం పంపిణీ జరుగుతుంది. మిర్యాలగూడ, నల్గొండ, పెద్దవూర, దేవరకొండ, నకిరేకల్, నిడమనూరు, చండూరు, నాంపల్లి మండలాలలో పేదలకు పంపిణీ చేసే బియ్యం నిల్వ కేంద్రాలు (ఎమ్మెల్జి పాయింట్) ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా ప్రతినెల 6,750 మెట్రిక్ టన్నుల బియ్యం పేదలకు అందిస్తున్నారు. కానీ ఇప్పటివరకు 3 వేల మెట్రిక్ టన్నుల బియ్యం కూడా సరఫరా కాలేదు. ఇంకా సగానికి పైగా దుకాణాలకు బియ్యం అందలేదు. మిర్యాలగూడ గోదాం పరిధిలో మిర్యాలగూడ, వేములపల్లి, మాడుగుల పల్లి, దామరచర్ల, ఆడివిదేవులపల్లి, త్రిపురారం మండలాలు ఉన్నాయి వీటి పరిధిలో 200 రేషన్ దుకాణాలు ఉండగా ఇప్పటి వరకు 62 దుకాణాలకు బియ్యం సరఫరా చేశారు. తాజాగా మంగళవారం 1,470 క్వింటాళ్ల మూడు లారీల బియ్యం రాగ మిర్యాలగూడలో 8 మాడుగులపల్లి రెండు దుకాణాలకు బియ్యం అందించారు. ఇంకా 138 దుకాణాలకు బియ్యం అందాల్సి ఉంది. గడువుకు ఇంకా మూడు రోజులు మాత్రమే సమయం ఉండడంతో బియ్యం ఎప్పుడు వస్తుందో ఎప్పుడు ఇవ్వాలో తెలియక డీలర్లు ఆందోళన చెందుతున్నారు. బియ్యం పంపిణీ గడువును పెంచితే తప్పా మరో అవకాశం లేదు. గడువు పెంచుతామని పౌరసరఫరా శాఖ అధికారులు చెబుతున్నారు.బియ్యం కొరత మాట వాస్తవమే.. పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు ఈనెల రేషన్ షాపులలో బియ్యం కొరత మాట వాస్తవమేనని డిఎం నాగేశ్వరరావు అన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం ఇతర జిల్లాల నుండి బియ్యం తెప్పించి దుకాణాలకు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇప్పుడు వరకు 50 శాతం దుకాణాలకు బియ్యాన్ని అందించామన్నారు. మిగిలిన వాటికి త్వరలోనే అందిస్తామన్నారు. బియ్యం కొరత విషయం ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లామన్నారు. వారి సూచనల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

### అంబేద్కర్ దీక్ష మాల ధరించడం

# గొప్పవరం



**గరిడేపల్లి నవభూమి** ప్రపంచ మేధావి భారత రాజ్యంగ నిర్మాత డా” బీఆర్ అంబేద్కర్ దీక్ష మాల ధరించడం గొప్పవరం అని తెలంగాణ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాపోలు నవీన్ అన్నారు. ఈరోజు గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో తెలంగాణ మాదిగ జేఏసి జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్ సైదులు పూలే,అంబేద్కర్ ఆశయ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వాది నందిపాటీ నరహరి దీక్ష మాల ధరించగా గ్రామంలో యువకులంతా ఆయనకు మద్దతును ఇస్తూ పూల మాల వేసి భారత రాజ్యాంగాన్ని అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మనిషికి కుల ,మత ,ధనిక ,పేద లింగ భేదం లేకుండా సమాన హక్కులు ఉండాలని పోరాడి ఆ హక్కులను సాధించడంలో రాజ్యాంగ రచనం ద్వారా ఆయన సఫిలీకృతుడు అయ్యారని అన్నారు. అంబేద్కర్ కొందరి వాడు కాదని అందరి వాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాదిని రాంమూర్తి,మిడిషెనమెట్ల కేశవ్, రామ్ మధు,కుర్రి శివ,నందిపాటి రమేష్,సతీష్, నవీన్,నాగరాజు,పల్లి లిను,ఎస్కే గౌస్,రాజేష్,భిక్షం,వీరబాబు,ఘని, వాసు, రవి, ఏసు,లింగస్వామి,శ్రవణ్, నరేష్, సందీప్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ సంతాన వేణుగోపాల స్వామివారి

# వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు



2

# రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలి



2

# ఎల్ఆర్ఎస్ చేయించుకుంటే రిజిస్ట్రేషన్

### మునిసిపల్ కమీషనర్ యూసుఫ్



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 11:-** లే ఔట్ రెగ్యులైజరేషన్ లేని ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేయవద్దని మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ కోరారు. మంగళవారం స్థానిక మునిసిపల్ కార్యాలయ మీటింగ్ హాలులో జరిగిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్స్, టౌన్ ప్లానర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ నెలాఖరు వరకు ఎల్ఆర్ఎస్ చేయించుకునే వారికి 25 శాతం రాయితీ ఉందని రిజిస్ట్రేషన్ కు వచ్చే వారికి చెప్పాలని చెల్లింపులు జరిగేలా పని చూడాలని, అప్పుడే రిజిస్ట్రేషన్ చేయాలని ఆయన కోరారు. ఎల్ఆర్ఎస్ అమలుకు పూర్తిగా సహకరిస్తామని సబ్ రిజిస్ట్రార్ బాలరాంయాదవ్ తెలిపారు. సమావేశంలో టీపిఎస్ అంజయ్య ఉన్నారు.

# డిమాండ్లు పరిష్కరించాలని లేకుంటే 24, 25సమ్మె

### బ్యాంకు ఉద్యోగుల ధర్నా




**మిర్యాలగూడ నవభూమి, మార్చి 11:-** తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ లేకుంటే ఈ నెల 24, 25న సమ్మెకు వెళ్తామని హెచ్చరిస్తూ యుఎఫ్బియు పిలుపు మేరకు ప్రభుత్వ రంగ బ్యాంకు ఉద్యోగులు మంగళవారం రాజీవ్ చౌక్ ఎస్బిఐ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఐదు రోజుల బ్యాంకు పనుల నిర్వహణ, అన్ని కెడర్లలో ప్రతి సంవత్సరం ఉద్యోగ నియామకాలు జరపాలని, ఔట్ సోర్సింగ్ విధానాన్ని తీసి వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జీవన్ కుమార్, పెరుమాళ్ల సైదులు, కె. రాంబాబు, ప్రసాద్, సందీప్, ఎం.కృష్ణారెడ్డి, బాలునాయక్, నరేష్ పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్‌తో ఇప్పటివరకు మున్సిపాలిటీకి రూ.2.04 కోట్లు ఆదాయం

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 11:-** మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో లే ఔట్ క్రమబద్ధికరణ పథకం (ఎల్ఆర్ఎస్)కింద ఇప్పటివరకు 250 స్థలాల డాకుమెంట్స్ చేశామని సుమారు రూ.2.04కోట్ల ఆదాయం వచ్చిందని మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ తెలిపారు. శుక్రవారం 25 శాతం ఎల్ఆర్ఎస్ రాయితీపై తన ఛాంబర్ లో క్రమబద్ధికరించిన సందర్భంగా మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కోసం సుమారు 14,320 దరఖాస్తులు రాగా వాటిలో 576 డాకుమెంట్స్ కు సరైన ఆధారాలు చూపక, 33 తిరస్కరణకు, 4,112 ప్రోహిబిటెడ్ ఏరియా కింద ఉన్నవి, 8143 స్పష్టంగా ఉన్నాయి ఉన్నాయన్నారు. అంతా స్పష్టంగా ఉన్న వారు వెంటనే ఈ నెల 31లోగా 25 శాతం రాయితీ సద్వినియోగం చేసుకొని క్రమంబద్ధికరించుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట టీపిఎస్ అంజయ్య ఉన్నారు.



### శ్రీ సంతాన వేణుగోపాల స్వామివారి

# వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు

**కోదాడ మార్చి 11 (నవభూమి ప్రతినిధి)** మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో ప్రాచీన శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు అధ్యయనోత్సవాలతో మంగళవారం ప్రారంభమయ్యాయి అని దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం కళ్యాణ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కళ్యాణ బ్రహ్మోత్సవాలు మార్చి 18 వ తేదీ వరకు జరుగుతాయన్నారు. మార్చి 13 వ తేదీన ఉదయం మంగళ వాయిద్యాలతో మామిడి తోరణాల అలంకరణ, స్వామివారి ఉత్సవమూర్తులకు నవకలశ పంచామృత అభిషేకం, నూతన పట్టు వస్త్రాలంకరణ. సాయంత్రం 4గం నుండి విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, దీక్షాధారణ, దేవతాహ్వానం, గరుడపట ఆదివాసము జరుగును. రాత్రి 7 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సమూహ నృత్య పోటీలు (గ్రూప్ డాన్స్ పోటీలు) గెలుపొందిన వారికి నగదు బహుమతుల ప్రధానం ఉంటుంది అన్నారు. మార్చి 14 వ తేదీన పాల్గుణ పౌర్ణమి (హోళి) రోజున ఉదయం హోమము, ధ్వజారోహణ, గరుడ ముద్దలు, బలిహరణ. సాయంత్రం 4 గంటల నుండి మహిళలకు ముగ్గుల పోటీలు, కోలాట ప్రదర్శనలు జరుగును. రాత్రి 8 గంటల నుండి ఎదుర్కోలు, దివిటీ ఉత్సవం, స్వామి వారి కల్యాణ మహోత్సవం వేద పండితులచే వైభవంగా జరుగును. మార్చి 15 ఉదయం సుదర్శన నరసింహ హోమం, పూర్ణాహుతి, చక్రస్నానం వేద ఆశీర్వచనం, అన్నదాన కార్యక్రమం జరుగును. మార్చి 16 ఆదివారం స్వామివారి గరుడవాహన సేవ గ్రామోత్సవం జరుగును. మార్చి 17వ తేదీన రాత్రి పవళింపు సేవ భజన కార్యక్రమం జరుగును. మార్చి 18 వ తేదీన క్షేత్రపాలకుడైన శ్రీ కార్యసిద్ధి హనుమంతుల వారికి వార్షికోత్సవ విశేష అభిషేక, ఆకుపూజ, హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు జరుగును. ఈ కార్యక్రమాలకు సంబంధించిన సకల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవాలయ కమిటీ చైర్మన్ అమరనాయుని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు ముదుంబ విష్ణువర్ధనఆచార్య, ముదుంబ లక్ష్మనాచార్యులు, రెంటాల పుల్లేశ్వరశర్మ, నందుల లక్ష్మీనరసింహాశాస్త్రి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బుడిగం నాని, సొసైటీ డైరెక్టర్లు గుండపనేని ప్రభాకర్ రావు, కాసాని పుల్లయ్య, కమిటీ సభ్యులు కన్నెబోయిన సింగరయ్య, అమెరబోయిన ఉపేందర్, ఎర్రయ్య, బాలెబోయిన ఏడుకొండలు వేనేపల్లి







నరసింహారావు, జడ వెంకటేష్, బాలెబోయిన ధనమూర్తి, యలమర్తి వెంకటనారాయణ, నాగార్జున, విక్కీ, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తిస్థాయిలో

# రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలి

- ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షలరూపాయలపైన
- తీసుకున్న వారి రుణాలు కూడా వెంటనే మాపీ చేయాలి
- కంబాల శ్రీనివాస్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు

**గరిడేపల్లి నవభూమి** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఒకటైన రుణమాఫీ నేటికీ పూర్తి స్థాయిలో చేయకుండా, వేదికలపై రుణమాఫీ పూర్తి చేసామని చెప్పుకోవడం మంచిది కాదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులు తీసుకున్న రుణాలను మాపీ చేయాలని ఆయన అన్నారు. ఆయన ఈ రోజు గరిడేపల్లి మండల కేంద్రం లో యడ్ల అంజిరెడ్డి అధ్యక్షతన జరిగిన రైతు సంఘం మండల మహాసభ కు ముఖ్య అధితి గా హాజరైన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ,

రాష్ట్రంలో రుణమాఫీ కాక లక్షల మంది రైతులు, రుణమాఫీ కోసం బ్యాంకుల చుట్టూ, వ్యవసాయ శాఖ కార్యాలయాల చుట్టూ, చెప్పులు అరిగేలా తిరుగుతూ ఉంటే, తాము ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయాలనే సోయి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేకపోవడం విచారకరం అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నాటికే ఋణమాపీ పూర్తి చేస్తామని ప్రకటించి నేటికీ కూడా పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదని,ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులందరిని బ్యాంకులలో రుణాలు తీసుకోండి, మేము అధికారం లోకి రాగానే రెండు లక్షల ఋణం వరకు మాపీ చేస్తామని నమ్మబలికి, నేడు అధికారం లోకి వచ్చి రెండో సంవత్సరం అవుచున్నా ఒకరి ఋణం మాపి అయితే ఒకరిది కాలేదని, అయినా కూడా కొంతమంది మంత్రులు రుణమాఫీ పూర్తి అయిందని ప్రకటనలు చేయటం సిగ్గు చేటని ఆయన అన్నారు. రెండు లక్షలు పైబడి ఋణం తీసుకున్న రైతులు వారు పై పైసలు వారి ఖాతాలలో బ్యాంకులలో చెల్లిస్తే వెంటనే వారి అకౌంట్ లలో రెండు లక్షలు జమ చేస్తామన్న ముఖ్యమంత్రి గారి మాటలు నేటికీ రాష్ట్రంలో ఏ బ్యాంకులో అమలు కాలేదని, రైతులు బ్యాంకులలో పైసలు చెల్లించి నెలలు గడుస్తున్నా, వారి అకౌంట్లలో పైసలు జమ కాలేదని ఆయన అన్నారు. అనంతరం మండల రైతు సంఘం కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభ లో కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉద్దోజు సూర్యనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు, కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, ప్రతాని సైదులు, రైతు సంఘం నాయకులు, పోకల ఆంజనేయులు, షైక్ నబి,%ూాశీ% నాయకులు మెండే లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందిస్తున్న ఆలయ చైర్మన్ అంకం వినోద్ కుమార్**



**భూదాన్‌పోచంపల్లి నవభూమి మార్చి 11** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసంలో ఆయనను ఆలయ చైర్మన్ అంకం వినోద్ కుమార్, ధర్మకర్త ల మండలి కలిసి సభ్యుల తో కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందించారు .అనంతరం వారిని శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఈనెల 9 నుండి 16వ తారీకు వరకు ఆలయ బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయని ఆయన తెలిపారు. 12న లక్ష పుష్పార్చన, 13న ధ్వజారోహణం, గరుడ ముద్ద, 14 సాయంత్రం స్వామివారి కల్యాణం, 15 సుదర్శన హెూమం, తెప్పోత్సవం, 16న రథోత్సవ కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలోపట్టణ శాఖ అధ్యక్షుడు భారత లవకుమార్, మాజీ కౌన్సిలర్ మోటే రజిత రాజు పట్టణ ప్రధాన కార్యదర్శి గుడిగంట వెంకటేశం,ధర్మకర్తల మండల సభ్యులు మోటమహేష్ ,చీరాల సుధీర్, వేషాల మురళి, కూరపాటి బాబు, పాపని ముత్యాలు కుసుమ వెంకటేష్, చేరాల మహేందర్, తదితరులు ఉన్నారు.

## కాళేశ్వరం నీరందకనే ఎండుతున్న పంటలు

**ఆలేరు నవభూమి :** మాజీ సీఎం కేసీఆర్‌పై ఉన్న కోపంతోనే దేవాదుల కాల్వ ద్వారా కాళేశ్వరం జలాలు అందించడంలేదని,దీంతో చేతికందిన పంటలు ఎండుతున్నాయని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం ఆలేరులోని శ్రీనివాసపురం, గుండ్లగూడెం, సేవాలాల్‌తండా గ్రామాల్లో ఎండిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, ఆలేరు ప్రాంతానికి సాగునీరందించడంలో స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు వస్తాయన్న ఆశతో రైతులు పెట్టుబడి పెట్టి పంటలు సాగుచేశారని, ప్రస్తుతం పంటలు ఎం డిపోతుండటంతో రైతులకే కన్నీరే మిగిలిందన్నారు. ఎండిన పంటలకు రూ.25వేలు పరిహారంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. శ్రీనివాసపురంలో తాగు నీరులేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ఇటుగా ఎమ్మెల్యే తొంగి చూడడం లేదని విమర్శించారు. నియోజకవర్గ కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న శ్రీనివాసపురంలో ఈ దుస్థితి ఉండటం బాధాకరమన్నా రు. కార్యక్రమంలో నాయకులు మొగులగాని మల్లేశం, వస్పరి శంకర య్య, గడ్డమీది రవీందర్, కందుల రామన్, కోరికొప్పుల కిష్టయ్య, గంగుల శ్రీనివాస్, రచ్చ రాంనర్సయ్య, కృష్ణ, నవ్య, తదితరులు పాల్గొన్నారు.



### సమగ్ర అభివృద్ధి

# కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- 11 కోట్ల 60 లక్షల రూపాయలతో రోడ్డు పనుల శంకుస్థాపన
- పురపాలక కేంద్రాన్ని పూర్తిస్థాయి పర్యాటక కేంద్రం కోసం కృషి చేస్తా
- కళ్యాణ లక్ష్మి చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి
- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 11** సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.సోమవారం మండల, పట్టణ వ్యాప్తంగా నారాయణగిరి, వయా మోడల్ స్కూల్ కోటి పది లక్షల రూపాయలు, జగత్ పల్లి గ్రామం నుండి జంగవారిగూడెం కోటి 40 లక్షల రూపాయలు. అబ్దుల్ నగర్ కప్రాయపల్లి మూడు కోట్ల 35 లక్షల రూపాయలు. వంకమామిడి చేరిల్ల రెండు కోట్ల 11 లక్షల రూపాయలు. నారాయణగిరి దేశ్ముఖి మూడు కోట్ల 67 లక్షల రూపాయల. మొత్తం నిధులు 11 కోట్ల అరవై లక్షల రూపాయలతో చేపట్టిన రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి రోడ్డు శంకుస్థాపన పనులను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. బోనగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తారని ఆయన అన్నారు. అందులో భాగంగానే పోచంపల్లి మండలంలో గత 30 ఏళ్లలో ఏ ఎమ్మెల్యే తో సాధ్యం కానీ పంకమామిడి ,శేరిల్ల రోడ్డుతో పాటు కప్పరాయిపల్లి, దేశ్ముఖి, నారాయణగిరి రోడ్లను గత 10 ఏళ్లలో ఎమ్మెల్యే చేసిన పట్టించుకోక పోయాడని ఆయన అన్నారు. కానీ నేడు వాటికోసం నిధులు తీసుకురావడమే కాకుండా ఈరోజు శంకుస్థాపన పనులను ప్రారంభించడం గర్వించదగ్గ విషయమని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో పూర్తిస్థాయి మౌలిక వసతులను కల్పన కోసం కృషి చేస్తున్నామని ఆయన అన్నారు.పోచంపల్లి మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం కోసం 10 కోట్ల రూపాయల నిధులు మంజూరు.పోచంపల్లి పర్యాటక కేంద్రాన్ని పూర్తిస్థాయి మౌలిక వస్తువులు కల్పన ధ్యేయంగా 10 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎండి అధికారులతో కలిసి పోచంపల్లి చెరువు కట్టను పరిశీలించి సంబంధిత విషయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యాటక కేంద్రంగా ఉన్న పోచంపల్లి మినీ ట్యాంక్ బండ్ తీర్చిదిద్దు విషయంగా ప్రభుత్వంతో పోరాడి 10 కోట్ల రూపాయలు మంజూరు చేశానని ఆయన అన్నారు. ఈ వారం రోజుల్లో శంకుస్థాపన పనులు ప్రారంభిస్తున్నామని ఆయన అన్నారు. కాగా చెరువు చుట్టూరా రోడ్లు వచ్చే విధంగా ప్రణాళికను సిద్ధం చేస్తామని. దీంతోపాటు మినీ పార్కులో ఏర్పాటు. రోడ్డు వెడల్పు కార్యక్రమాల కోసం అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని ఆయన అన్నారు. ఈ మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం పూర్తి అవుతే పర్యాటక కేంద్రానికి మచ్చుతునకగా మారుతుందని ఆయన తెలిపారు.47 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ.స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా 47 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన తీరుగా 6 గ్యారంటీ ల అమలు పూర్తి చేస్తుందని ఆయన అన్నారు. ఇప్పటికే ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, ఉచిత బస్సు సౌకర్యం, తోపాటు గ్యాస్ సబ్సిడీ ని అందిస్తూ ఆయన అన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా పేదింటిఆడపడుచుల కోసం అందిస్తున్న ఈ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమాలలో మండల ఇన్చార్జి తహసిల్దార్ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు తడక వెంకటేశ్వర్లు, మండల పట్టణ శాఖ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, భారత లవ కుమార్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, సామా మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సామమోహన్ రెడ్డి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు లాలయ్య, మధ్య అంజిరెడ్డి, నాయకులు నాయకులు అంబరీష్ రెడ్డి, ఫకీర్ మల్లారెడ్డి, కాసుల అంజయ్య,పడమటి భూపాల్ రెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి, దా రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, ఉప్పునూతల వెంకటేశం, ఏర్పుల శ్రీనివాస్, బొడిగ శంకరయ్య, కృష్ణ, రవీందర్, బోదాస్ చిన్న వీరయ్య, తోట శ్రీనివాస్, జక్కిలి శంకర్, బద్దం భాస్కర్ రెడ్డి, రామస్వామి బాల్రెడ్డి, ఎట్ట మోని శంకర్, యాదిరెడ్డి, దాసరి నరసింహ, గ్యార సందీప్,గునిగంటి వెంకటేష్, కుక్క కుమా,ర్ బండారు ప్రకాష్ రెడ్డి, అశోక్, రుద్ర చంద్రప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.











## సాగునీటి సరఫరాలో ఇబ్బందులు రావద్దు



**భువనగిరి, నవభూమి :** సాగునీటిని సరఫరాలో ఇబ్బందులు రాకుం డా చూడాలని, చివరి ఆయకట్టు వరకు నీటిని అందించాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి సీఎస్ శాంతికుమారి, వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపితో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వారు మాట్లాడారు. మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ నీటిపారుదలశాఖ, వ్యవసాయ, విద్యుత్‌శాఖలు సమన్వయంతో పని చేసి పంట ల సాగులో రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పంటలు ఎండిపోకుం డా చూడాలన్నారు. మంత్రి తుమ్మల మాట్లాడు తూ, దేవాదుల ప్రాజెక్టు కింద అత్యధికంగా వరి సాగవుతోందని, ఎగువ భాగాన రైతులు కాల్వల్లో మోటార్లు ఏర్పాటుచేసుకున్నారన్నారు. దీంతో దిగువకు నీరు వెళ్లడం లేదన్నారు. చివరి ఆయకట్టు వరకు నీరందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఎం.హనుమంతరావు, అదనపు కలెక్టర్లు వీరారెడ్డి, గంగాధర్,డీఆర్‌డీవో నాగిరెడ్డి, అదన పు డీసీపీ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.సాగునీటి సరఫరాపై శ్రద్ధ చూపాలి జిల్లాలో సాగునీటి సరఫరాపై అధికారులు శ్రద్ధ చూపాలని, రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలని కలెక్టర్ ఎం.హనుమంతరావు అన్నా రు.సోమవారం అధికారులతో నిర్వహించిన స మావేశంలో ఆయన మాట్లాడుతూ, సాగుకు అవసరమైన విద్యుత్ సరఫరా, ప్రణాళిక ప్రకారం నీటిని వినియోగించుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి గోపాల్ పాల్గొన్నారు.

## గ్రూప్- 2లో స్టేట్ 4 ర్యాంక్ సాధించిన శ్రీరామ్ మధు



**పెన్‌పహాడ్, మార్చ్ 11( నవభూమి)** మండల పరిధిలోని మహమ్మదాపురం గ్రామానికి చెందిన శ్రీరామ్ మధు ప్రభుత్వ పాఠశాలలో చదివి అంచలంచలుగా ఉన్నతమైన ఉద్యోగాలను అధిరోహించిన శ్రీరామ్ మధు. మండల పరిధిలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన శ్రీరామ్ మధు తండ్రి రామయ్య మొదటగా 2014 లో వీఆర్వో జాబ్ సాధించి మరల పట్టు వదలకుండా 2024 సంవత్సరంలో గ్రూప్-4 లో మంచిర్యాంక్స్ సాధించి జూనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తూ మళ్లీ పట్టు వదలకుండా అనుకున్న శిఖరాలను అధిరోహించాలని గ్రూప్ -2 లో ఏకంగా తెలంగాణ రాష్ట్రంలోనూ 4%ష్ట్ర% ర్యాంక్ సాధించి ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలిచారు. శ్రీరామ్ మధు, అతని తమ్ముడు శ్రీరామ్ నవీన్ స్టేట్ లో 326 సాధించారు. ఈ ఇద్దరు అన్నదమ్ములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెన్ పహాడ్ లో విద్యాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయుడు, ప్రస్తుతం మండల విద్యాధికారి నకిరేకంటి రవి వీరికి అభినందన తెలుపుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత మైన ఉద్యోగాలు సాధించినందుకు ఎందరో పేద విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని దానికి ఉదాహరణే ఈ ర్యాంకులని వారి సందర్భంగా తెలిపారు. 2006-2007 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు గ్రామస్తులు, ఎంపీడీవో ఆఫీసులో ఆపరేటర్ విశ్వనాథ్, ఎమ్మార్వో ఆఫీస్ లో జూనియర్ అసిస్టెంట్ నజీర్ అభినందనలు తెలిపారు.

### దొంగలకు పాల్పడ్డ ఇద్దరు అంతరాష్ట్ర

# దొంగల అరెస్టు



**గరిడేపల్లి నవభూమి** గత ఫిబ్రవరి నెలలో గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకవీడు పరిధిలో వరుస దొంగతాలకు పాల్పడ్డ ఇద్దరు అంతరాష్ట్ర దొంగలను, ఒక బంగారం రిసివర్ ను అరెస్టు చేసిన గరిడేపల్లి పోలీస్ చట్టాల ప్రకారం వ్యవస్థీకృత నేరాల సెక్షన్ క్రింద కేసులు నమోదు. 3.5 లక్షల విలువగల 7.3 తులాల భంగారం, రూ.87 వేల నగదు మరియు 3 సెల్ ఫోన్స్, 1 బైక్ స్వాదినం చేసుకున్నా గరిడేపల్లి పోలీసులు.జిల్లా పోలీస్ కార్యాలయం నందు అధనపు %ఘ్రా% నాగేశ్వరావు, %ఱూ% శ్రీధర్ రెడ్డి, %జ×% చరమంధ రాజు లతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు.కోదాడ డివిజన్ పరిధిలో గత నెలలో జరిగిన వరస దొంగతానాలపై అందుబాటులో ఉన్న సాంకేతిక ఆధారాలు, వనరుల సమాచారంతో అధికారుల పర్యవేక్షణలో హుజూర్ నగర్ సర్కిల్ %జ×% చరమంద రాజు, గరిడేపల్లి %ూ×% నరేశ్, నేరేడుచర్ల %ూ×% రవీందర్ మరియు టెక్నికల్ టీం పోలీసు సిబ్బంది బాగా వర్క్ చేసి దొంగలను పట్టుకోవడం జరిగినది అని ఎస్పీ గారు తెలిపినారు. ప్రజలు గృహాలను వదిలి దూర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి, విలువైన వస్తువులు ఆభరణాలు భద్రంగా ఉంచుకోవాల అని అన్నారు. సామాజిక భద్రతలో భాగంగా సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలి అన్నారు. అపార్ట్మెంట్స్, దుకాణా సముదాయాలు, నివాస గృహాల కు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. %+ఖతీఅఎవజుఖశ్రీశ్రీఎ ౖరాజ=.చీూ.39/2025 ఖ/o 331 (4), 305, 111 (6), 316 (2) దీచీూ రాఖీ ౖరాూ +ూ=×ణజుూూూ్%గరిడేపల్లి పోలీసు అరెస్ట్ చేసిన నిందితులు :%ూ%-1) చిల్లర సురేష్ ఏ చల్లా సురేష్, వయసు: 38 సం.రాలు, వృత్తి: టైల్స్ వర్క్,%=/శీ% అమరావతి రోడ్, శారద కాలనీ, %ఎ.చీశీ%. 26, లైన్, గోరెంట్ల, గుంటూర్ పట్టణం మరియు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, %ూ%-2) బత్తుల రాజు, వయసు: 32 సం.రాలు, వృత్తి: సుతారి మేస్త్రి, %=/శీ% ఇబ్రహీంపట్నం, కొత్తగేట్, ప్రభుత్వ పాఠశాల రోడ్,విజయవాడ,యన్ టీ ఆర్ జిల్లా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, %ూ%-3 (రిసీవర్) చింత నాగేశ్వరావు, వయసు: 43 సం.రాలు, వృత్తి: ప్ల0బర్ వర్క్,%=/శీ% కలెక్టర్ కాంపౌండ్, %=ఒదీ% క్వార్టర్, గుంటూరు పట్టణం,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం.నిందితులు %ూ1, ూ%2 ఇద్దరు కలిసి వ్యవస్థీకృతంగా దొంగతనాలకు పాల్పడుతూ తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకొని రాత్రిపూట పగటిపూట ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న నగదు ఆభరణాలు దొంగలిస్తుంటారు.గరిడేపల్లి పి యస్ పరిధిలో రెండు పగటి పూట, ఒకటి రాత్రి పూట దొంగతనం కేసు, పాలకవీడు లో రెండు పగటి పూట దొంగతనం కేసు, నేరేడుచర్ల పి యస్ పరిధిలో ఒక పగటి పూట దొంగతనం కేసు లను ఛేదించిన గరిడేపల్లి పోలీసులు.స్వాదిన వివరాలు : 3. 5 లక్షల విలువగల 7.3 తులాల బంగారం, రూ.87 వేల నగరు రికవరీ.కేసు వివరాలు : ఈరోజు అనగా తేది 11.03.2025 తెల్లవారుజామున 03.00 గంటల సమయమున గరిడేపల్లి యస్. ఐ తమ సిబ్బంది తో కలిసి మండలకేంద్రం పొనుగోడు %శ% రోడ్డు వద్ద వాహనములు తనిఖీ చేయుచుండగా ఇద్దరు వ్యక్తులు %ూబశ్రీఖతీ% బండి నంబర్. %ూ07ణ%7531 పై అనుమానాస్పదంగా పోలీసు వారిని చూసి వారు తమ బైక్ ను వెనుకకు తిప్పి పారిపోతుండగా గుర్తించి వారిని పట్టుబడి చేసి తనికి చేయగా వారి వద్ద దొంగతనం చేయబడిన బంగారపు వస్తువులు మరియు కొంత నగదు లభించినవి. వారిని విచారించగా అట్టి సొమ్ము దొంగతనం చేసిన సొత్తుగా ఒప్పుకున్నారు. అట్టి సొమ్మును తాకట్టు/అమ్ముటకు గాను సూర్యపేట వెళ్ళుతునట్లు తెలిపినారు.%ూ%1 చిల్లర నరేశ్, %ూ%2 బత్తుల రాజు ఇద్దరు వ్యక్తులు కలసి మూకుమ్మడిగా/వ్యవస్థీకృతంగా ఏర్పడి దొంగతనాలు చేయగా వచ్చిన డబ్బులను సమానంగా పంచుకుంటారు మరియు అమాయక ప్రజల ఇండ్లలో దొంగతనాలు చేసి అక్రమముగా బంగారం, వెండి, డబ్బులు సంపాదించాలని నిర్ణయం తీసుకొని తేదీ. 21.02.2025 రోజు గరిడేపల్లి మండలం, నేరేడుచర్ల, పాలకవీడు మండలంలలో తాళం వేసి ఉన్న ఇళ్ళలో ప్రధాన డోర్ లాక్ పగుల గొట్టి మరియు ఇంటిలోకి వెళ్ళి బీరువా లు పగులగొట్టి బంగారం, వెండి, డబ్బులు దొంగిలించి వరస దొంగతనాలకు పాల్పడడం జరిగింది.



దొంగిలించిన కొంత బంగారం మరియు డబ్బులను గుంటూర్ కు చెందిన చింత నాగేశ్వరావు కు బంగారం కుదువ పెట్టమని ఇవ్వడం జరిగింది. ఇట్టి వ్యక్తులపై గరిడేపల్లి పి యస్ పరిధిలో మూడు కేస్ లు, నేరేడుచర్ల పి యస్ పరిధిలో ఒక కేస్, పాలకవీడు పి యస్ పరిధిలో రెండు కేస్ లు నమోదు కావడం జరిగింది. %ూ1 ూ%2 లు వారి వద్ద ఉన్న బంగారం తాకట్టు పెట్టడానికి పల్సర్ బైక్ పై వెళుతుండగా పట్టుకోవడం జరిగినది వారి నుండి దొంగతానానికి ఉపయోగించే ఇనుప రాడ్డు, గ్లౌస్ లు, తప్పుడు నెంబర్ ప్లేట్, కలిగి ఉండగా అనుమానంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించడం జరిగింది తదుపరి వారి ఒప్పుకోలు అనంతరం రిసీవర్ చింత నాగేశ్వరావు ను గుంటూర్ లో పట్టుబడి చేసి వారి నుండి మొత్తం మూడు సెల్ ఫోన్ లు పైన తెల్పబడిన సొత్తుకు సంబందించి సుమారు 7.3 తులాల బంగారం మరియు %=ం%.87,000/- రూపాయల నగదు ను పల్సర్ బైక్ ను స్వాధీనం చేసుకుని మొత్తం ఆరు కేస్ లలో రిమాండ్ కు తరలించడం జరుగుతుంది. ప్రధాన నిందితుడు %ూ%-1 చల్లా సురేష్, పై రెండు తెలుగు రాష్టాలలో మొత్తం 64 కేస్ లు (గుంటూర్ జిల్లా, బాపట్ల జిల్లా, నరసరావు పేట జిల్లా, ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ పట్టణం, తూర్పు గోదావరి జిల్లా, నెల్లూరు జిల్లా, ప్రకాశం జిల్లా, ఖమ్మం జిల్లా, నిర్మల్ జిల్లా, సూర్యపేట జిల్లా లలో నమోదు అయ్యి ఉన్నవి. చిల్లర సురేశ్ గతంలో గుంటూరు జిల్లా పిడుగురాళ్ల, లాలపేట్, కొత్తపేట్ పోలీసు స్టేషన్ లలో నమోదైన 6 కేసుల్లో జైలుకు వెళ్ళినాడు. %ూ%-1 చిల్లర సురేశ్ గతంలో శిక్ష వేసిన కోర్ట్ మరియు కేస్ ల వివరాలు %ూ%-2 బత్తుల రాజు పై రెండు తెలుగు రాష్టాలలో 09 కేస్ లు (గుంటూరు, నరసరావు పేట, బాపట్ల, ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, సూర్యపేట జిల్లాలలో నమోదు అయ్యి ఉన్నవి.



## శాంతిభద్రతల పరిరక్షణకు బాధ్యతగా పనిచేయాలి



**సూర్యాపేట నవభూమి :** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు, పౌరుల రక్షణకు పోలీసులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎస్పీ కొత్తపల్లి నర్సింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో డీఐజీ సనప్రీతసింగ్ నుంచి ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లాలోని పోలీస్ అధికారులు, విలేకరులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటు లో ఉంటూ ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని ఆదేశించారు. అక్రమ రవాణాను ఉపేక్షించేదిలేదన్నారు. మహిళలు, చిన్నారుల కేసుల్లో ప్రణాళిక ప్రకారం పనిచేయాలన్నారు. గంజాయి తరలింపు, పేకాట, ఇసుక, రేషన బియ్యం అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారినైనా వదిలేదన్నారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనాన్ని ఎస్పీ నర్సింహ స్వీకరించారు. సమావేశంలో అదనపు ఎస్పీలు మేక నాగేశ్వర్‌రావు, జనార్ధనరెడ్డి, డీఎస్పీలు గొల్లూరి ర వి, మామిళ్ల శ్రీధర్‌రెడ్డి, మట్టయ్య, నర్సింహాచారి, శ్రీనివాసరావు, ఎస్‌బీఐ నాగభూషణం, సీఐలు వీరరాఘవులు, రఘువీర్‌రెడ్డి, చరమందరాజు, రా మకృష్ణారెడ్డి, రజితారెడ్డి, రాము, శివకుమార్, గురుకుల రాజశేఖర్, ఆర్‌ఐలు నారాయణరాజు, నర్సింహ ఉన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడాలి : కలెక్టర్ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పాటు పడాలని కలెక్టర్ తేజ్‌సనందలాల్ పవార్ అన్నారు. సోమవారం ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కొత్తపల్లి నర్సింహ కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ అంశాలపై చర్చించారు. మంత్రి ఉత్తమ్‌ను కలిసిన ఎస్పీ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన నర్సింహ సోమవారం హైద్రాబాద్‌లోని సచివాలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## చి‘వరి’కి మిగిలింది కన్నీరే

**మోటకొండూరు, నవభూమి, :** ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు వేసవికి ముందే నిలువునా ఎండిపోతున్నాయి. దీంతో రైతులు పొట్టదశలో ఉన్న తమ పంటను కాపాడుకోవడానికి నానా కష్టాలు పడుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాననారాయణపురం మండల కేంద్రానికి చెందిన కొండ సత్తయ్య తనకున్న భూమిలో ఎకరం వరి సాగు చేశాడు. నెల రోజుల నుంచి బోరులో నీటిమట్టం తగ్గింది. దీంతో బోరు ద్వారా వచ్చే నీళు పొలానికి సరి పోవడం లేదు. ఈ క్రమంలో పొలం వాడిపోతోంది. చేతికొచ్చిన సమయంలో వరి ఎండిపోతుండడంతో రైతు పంటను కాపాడుకోవడానికి రెండు రోజులకోసారి ట్యాంకర్ ద్వారా నీటిని తెచ్చి పొలానికి పారిస్తున్నాడు. ఒకసారి ట్యాంకర్ నీటిని పోస్తే రూ.700 ఖర్చువుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. 15 రోజులుగా టాంకర్ల ద్వారా నీటిని తెచ్చి వరి చేనుకు పోసి పంటను కాపా డుకునే ప్రయత్నం చేస్తున్నాడు. ఎకరం పొలం సాగు చేయడానికి రూ.70వేలు ఖర్చువుతుందని చెప్పాడు. తమలాంటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సత్తయ్య కోరారు. మూడు రోజులకో ట్యాంకర్ యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రానికి చెందిన బాల్ద శ్రీనివాస్ తనకున్న 3ఎకరాల్లో ఒక్క ఎకరంలో వరి సాగు చేశాడు. గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటి బోర్లు, బావులోంచి నీళ్లు రావడం లేదు. దీంతో 10 గుంటలు ఎండిపోయింది. బోరు లోంచి నీరు తగ్గి దారాల వస్తుండడంతో పొట్టదశలో ఉన్న 30 గుంటల పొలాన్ని కాపాడుకోవడానికి ట్యాంకర్ ద్వారా నీటిని అందిస్తున్నాడు. మూడు రోజులకు ఒకసారి ట్యాంకర్ ద్వారా నీరు పెడుతున్నట్లు రైతు తెలిపాడు.



### పోటి పరీక్షలకు హాజరయ్యే నిరుద్యోగులకు మధ్యాహ్న బోజనాల కార్యక్రమం

# ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 11:-** మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ గ్రంధాలయం నందు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ విజ్ఞప్తి మేరకు గ్రంథాలయంలో ఉద్యోగాల కోసం చదువుకుంటున్న నిరుద్యోగ యువతీ యువకుల కోసంలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మంగళవారం ప్రారంభించారు. యువకులు, విద్యార్థులు వేసవి కాలంలో దూరప్రాంత, గ్రామాల నుంచి వచ్చి మధ్యాహ్న సమయంలో భోజనానికి ఇబ్బంది పడకూడదని వారి చదువుకు ఆటంకం కలగకుండా మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయాలని కోరడంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఎంఆర్సిఆర్ స్మారక గ్రంధాలయంలో మధ్యాహ్నం భోజనం అందించే కార్యక్రమం ప్రారంభించారు. గ్రంథాలయంలో చదువుకుంటున్న విద్యార్థులు బోజనాలు అందజేశారు. ఈ స్పందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యధిక ఉద్యోగాలు సాధించి మిర్యాలగూడ కు మంచి పేరు తీసుకు రావాలన్నారు. సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు గ్రంథాలయంలో విద్యార్థులకు ఈ వేసవి కాలం పూర్తయ్యే వరకు మూడు నెలలు భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ధానికి దాతలు ఎవరైన ముందుకు వచ్చి వారి సహాయ సహకారాలు అందజేయాలని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, పొదిల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, లయన్స్ క్లబ్ కార్యదర్శి ఎం.లింగయ్య, బిఎం.నాయుడు, కోలా సైదులు, మొక్కపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.





# అభ్యసన సామర్థ్యాలపై అధ్యయనం

**భువనగిరి నవభూమి:-**విద్యారంగంతో పాటు అన్ని వ్యవస్థలపై తీవ్ర ప్రభావం చూపిన కరోనా అనంతరం మొదటి బ్యాచ్‌గా పరిగణించే రెండో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసేందుకు ఎన్‌సీఈఆర్‌టీ చేపట్టిన అధ్యయనం జిల్లాలో సోమవారం ప్రారంభమంది. జిల్లాలో ఎంపిక చేసిన 50 ప్రభుత్వ పాఠశాలల్లో మూడు రోజులపాటు ఈ సర్వే కొనసాగనుంది. ప్రాథమిక విద్యలోనే విద్యార్థుల సామర్థ్యాన్ని గుర్తించి లోపాలను అధిగమించేలా ప్రణాళికల రూపకల్పనకు ఈ సర్వే వేదిక కానుంది. ఇప్పటికే అమలులో ఉన్న తొలిమెట్టులో భాగంగా ఈ సర్వే కొనసాగనుంది. 50 పాఠశాలలు జిల్లాలో 484 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. వీటిలో రెండో తరగతి 3,018 మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే సర్వే కోసం ఎన్‌సీఈఆర్‌టీ ప్రతీ జిల్లాలో 50 పాఠశాలలను ఎంపిక చేసింది. ప్రతి జిల్లాలో 50 మంది ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్‌ను అందుకు నియమించింది. ఈనెల 10, 11, 12వ తేదీల్లో సర్వే కొనసాగనుంది. ఎన్‌సీఈఆర్‌టీ రూపొందించిన ప్రశ్నావళి ఆధారంగా ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్ రెండో తరగతి విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేస్తారు. మీడియం ఆధారంగా తెలుగు, ఇంగ్లీష్ పుస్తకం చదవడం, రాయడం, అక్షరాలు, అంకెల గుర్తింపు, అవగాహన తదితర సామర్థ్యాలను అంచనా వేస్తారు. ప్రతీ పాఠశాలలో ఎనిమిది మంది విద్యార్థులను మాత్రమే ప్రామాణికంగా తీసుకుంటారు. అంతకు తక్కువగా విద్యార్థులు ఉంటే అందరినీ సర్వే ఆధారంగా ప్రశ్నిస్తారు. సర్వేను జిల్లా విద్యాశాఖ పర్యవేక్షిస్తుంది. సోమవారం తెలుగు సామర్థ్యాల పరిశీలన పూర్తి కాగా, 11న ఆంగ్లం, 12న గణితం సర్వే కొనసాగనుంది. సెల్ ఫోన్స్‌కు బానిసలుగా బాల్యానికి సెల్ ఫోన్స్ సంకెళ్లుగా మారాయి. ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు వీలున్నపుడల్లా సెల్‌ఫోన్‌లో గేమ్స్ ఆడటం, ఇన్‌స్టా రీల్స్, యూట్యూబ్ షార్ట్స్ చూడటం పరిపాటిగా మా రుతోంది. తల్లిదండ్రులు ఇంటిలో ఉన్న సమయం అంతా చిన్నపిల్లల చేతుల్లోనే ఫోన్లు ఉంటున్నాయి. పిల్లలు అన్నం తినాలన్నా, ఇంటి పనులకు ఆటంకం కలిగించవద్దన్నా, చివరికి వారికి ఆలనాపాలనా శ్రమ తప్పాలన్నా పిల్లలకు స్మార్ట్‌ఫోన్ ఇస్తే సరిపోతుంది అనే భావనలో కొందరు తల్లిదండ్రులు ఉంటున్నారు. అక్షరజ్ఞానం రాకముందే పిల్లలకు స్మార్ట్‌ఫోన్‌లో గేమ్స్ ఆడటం, కార్టూన్స్, రీల్స్ చూడటంపై అవగాహన వస్తుండటం పలు అనర్థాలకు కారణం అవుతోంది. ఈ నేపథ్యంలో రెండో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న సర్వేలో విద్యాసామర్థ్యాల సృజనాత్మకతపై అధికార వర్గాలలో ఆసక్తి నెలకొన్నది. అయితే పిల్లలు సెల్‌ఫోన్‌కు బానిస కావడానికి తల్లిదండ్రుల వైఖరే కారణమని, దీంతో పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలపై ప్రభావం చూపుతోందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పకడ్బందీగా సర్వే : కె.సత్యనారాయణ, డీఈవో జిల్లాలో రెండో తరగతి విద్యార్థుల్లో సామర్థ్యాలను అంచనా వేసేందుకు చేపట్టిన సర్వే పకడ్బందీగా సాగుతోంది. విద్యార్థుల చదు వు, గుర్తింపు, అవగాహన తదితర సామర్థ్యాలను ఈ సర్వే ద్వారా అంచనా వేస్తారు. సర్వేలో వెల్లడైన అం శాల ఆధారంగా విద్యాశాఖలో ఎన్‌సీఈఆర్‌టీ సంస్కరణలు, నూతన విధానాలను అమలు చేసే అవకాశం ఉంది. అయితే పిల్లలపై పెనుప్రభావం చూపుతున్న స్మార్ట్‌ఫోన్‌లను తల్లిదండ్రులు ఇవ్వకుంటే మంచిది.



# రైతుల పాలిట శాపంగా మారిన ప్రభుత్వం

**పెనపహాడ్, నవభూమి,:** సీఎం రేవంతరెడ్డి ప్రభుత్వం రైతులపాలిట శాపంగా మారిందని ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీషరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గూడుపుకుంటతండాలో ఎండిపోయిన బావులు, బోర్లను పరిశీలించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో సాగునీరు అందిస్తుందని నమ్మిన రైతులు ఎస్సారెస్పీ ఆయకట్టు కింద వేలాది ఎకరాల్లో వరి పంట సాగుచేశారని తెలిపారు. నీరు అందకపోవడంతో పొలాలు అన్ని ఎండిపోయి రైతులు నిరాశలో ఉన్నారని తెలిపారు. తిరిగి కేసీఆర్ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. అంతకుముందు బీఆర్ఎస్ నాయకులు భూక్య రవీందర్ తల్లి భూక్యా బంగారి ఆదివారం రాత్రి మృతి చెందడంతో ఆమె కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో నిమ్మల శ్రీనివాసగౌడ్, దొంగరి యుగేంధర్, నెమ్మాది భిక్షం, సీతారాంరెడ్డి, ఇంద్రసేనారావు, వెంకటేశ్వర్లు, శ్రీను, నాగు, సైదులు, లచ్చునాయక్, వెంకన్ననాయక్ తదితరులు పాల్గొన్నారు. సంస్కృతీ, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి. దేశ సంస్కృతీ, సంప్రదాయాలను భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీషరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రీరాంనగర్ శ్రీవిజయాంజనేయస్వామి దేవాలయంలో 12 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఆవిష్కరించి, మాట్లాడారు. దేవాలయాల అభివృద్ధికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేసిందని గుర్తుచేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.